# 4 తీసివేత

రఘు, దివ్య ఒక తోటలో 39 గులాబీ పూలను కోసారు. అందులో 27 ఎరుపు రంగు గులాబీలు, మిగిలినవి పసుపు రంగువి. వారు కోసిన పసుపు రంగు గులాబీలు ఎన్ని?

| | 10 | 1 |
|---|---|---|
| మొత్తం గులాబీలు | 3 | 9 |
| ఎరుపు రంగు గులాబీలు − | 2 | 7 |
| పసుపు రంగు గులాబీలు | 1 | 2 |



## ప్రయత్నించండి

1. జంగు వద్ద 55 పుస్తకాలు ఉన్నాయి. అందులో 34 పుస్తకాలను బీరువాలో ఉంచాడు. ఇంకా ఎన్ని పుస్తకాలు బీరువాలో ఉంచాలి?

| | 10 | 1 |
|---|---|---|
| మొత్తం పుస్తకాలు | 5 | 5 |
| బీరువాలో ఉంచిన పుస్తకాలు − | 3 | 4 |
| బీరువాలో ఇంకా ఉంచవలసినవి | | |



2. మేరీ రెండు బుట్టల మామిడిపండ్లను కొన్నది. ఒక బుట్టలో 36 మామిడిపండ్లు ఉన్నాయి. మరొక బుట్టలో మొదటి దానికన్నా 12 మామిడిపండ్లు తక్కువ ఉన్నాయి. రెండో బుట్టలో ఉన్న మామిడి పండ్లు ఎన్ని?

| | 10 | 1 |
|---|---|---|
| మొదటి బుట్టలోని మామిడిపండ్లు | 3 | 6 |
| రెండో బుట్టలో తక్కువగా ఉన్నవి − | 1 | 2 |
| రెండో బుట్టలోని మామిడిపండ్లు | | |







© SCERT not to be republished

**రంగమ్మ సంపాదించిన డబ్బు ఎంత?**

రంగమ్మ మామిడిపండ్లు కొని అమ్ముతుంది. ఒకరోజు ఆమె ₹245 లకు మామిడిపండ్లు కొని, వాటిని ₹379 లకు అమ్మింది. ఆమె సంపాదించిన డబ్బు ఎంత?

| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| మామిడిపండ్లను అమ్మిన డబ్బు ₹ | 3 | 7 | 9 |
| మామిడిపండ్లను కొన్న డబ్బు ₹ – | 2 | 4 | 5 |
| సంపాదించిన డబ్బు ₹ | 1 | 3 | 4 |







## ప్రయత్నించండి

1. శిరీషకు అర్ధసంవత్సర పరీక్షలలో 364 మార్కులు వచ్చాయి. సంవత్సర పరీక్షలలో 487 మార్కులు వచ్చాయి. సంవత్సర పరీక్షలలో ఆమెకు ఎన్ని మార్కులు ఎక్కువ వచ్చాయి?



| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| సంవత్సర పరీక్ష మార్కులు | 4 | 8 | 7 |
| అర్ధసంవత్సర పరీక్ష మార్కులు – | 3 | 6 | 4 |
| ఎక్కువ వచ్చిన మార్కులు | | | |



## ఇవి చేయండి

(అ) 67 – 3 = ____

(ఆ) 97 – 21 = ____

(ఇ) 49 – 21 = ____

(ఈ) 275 – 143 = ____

(ఉ) 429 – 123 = ____

(ఊ) 348 – 126 = ____

(ఋ) 275 – 143 = ____

(ఎ) 417 – 206 = ____


© SCERT not to be republished

**పింకి ఖర్చు పెట్టినది ఎంత?**

2. పింకి పండ్లు కొనాలనుకొంది. ఒక రోజు రంగమ్మ వద్దకు పోయి ₹ 245 ల పండ్లు కొంది. రెండో రోజు మొదటి రోజు కన్నా ₹ 28 ల పండ్లు తక్కువ కొంది. పింకి రెండో రోజు కొన్న పండ్ల ఖర్చు ఎంత?




| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| మొదటి రోజు ఖర్చు ₹ | 2 | 4 | 5 |
| రెండో రోజు తగ్గిన ఖర్చు ₹ − | | 2 | 8 |
| రెండో రోజు ఖర్చు ₹ | | | |



పింకి ₹245ల కన్నా ₹28లు తక్కువ కొంది అనగా ఆమె ఖర్చుచేసినది.
₹245−₹28




| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| మొదటి రోజు ఖర్చు ₹ | 2 | 4 | 5 |
| రెండో రోజు తగ్గిన ఖర్చు ₹ − | | 2 | 8 |
| రెండో రోజు ఖర్చు ₹ | | | |



5 ఒకట్ల నుండి 8 ఒకట్లను తీసివేయలేము. కావున 1 పదిని అప్పు తెచ్చుకుందాం
1 పది = 10 ఒకట్లు



| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| మొదటి రోజు ఖర్చు ₹ | 2 | 3<br>~~4~~ | 1<br>5 |
| రెండో రోజు తగ్గిన ఖర్చు ₹ − | | 2 | 8 |
| రెండో రోజు ఖర్చు ₹ | | | |



ఇప్పుడు 10 ఒకట్లు మరియు 5 ఒకట్లు కలిపి 15 ఒకట్లు అవుతాయి.







ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

© SCERT not to be republished


| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| మొదటి రోజు ఖర్చు ₹ | 2 | 3 ~~4~~ | 1 5 |
| రెండో రోజు తగ్గిన ఖర్చు ₹ – | | 2 | 8 |
| రెండో రోజు ఖర్చు ₹ | | | 7 |




| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| మొదటి రోజు ఖర్చు ₹ | 2 | 3 ~~4~~ | 1 5 |
| రెండో రోజు తగ్గిన ఖర్చు ₹ – | | 2 | 8 |
| రెండో రోజు ఖర్చు ₹ | | 1 | 7 |




| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| మొదటి రోజు ఖర్చు ₹ | 2 | 3 ~~4~~ | 1 5 |
| రెండో రోజు తగ్గిన ఖర్చు ₹ – | | 2 | 8 |
| రెండో రోజు ఖర్చు ₹ | 2 | 1 | 7 |





కావున, పింకి రెండో రోజు పండ్లకు చేసిన ఖర్చు ₹ 217

## ప్రయత్నించండి


1. రాణి వద్ద ₹ 342లు ఉన్నవి. అఖిల వద్ద రాణికన్నా ₹ 125లు తక్కువ ఉన్నవి. అఖిల వద్ద ఉన్న డబ్బు ఎంత?

| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| రాణి వద్ద గల డబ్బు ₹ | 3 | 4 | 2 |
| అఖిల వద్ద ఉన్న తక్కువ డబ్బు ₹ – | 1 | 2 | 5 |
| అఖిల వద్ద గల డబ్బు ₹ | | | |




© SCERT not to be republished


2. పిల్ల తాబేలు వయస్సు 47 సంవత్సరాలు. తల్లి తాబేలు వయస్సు 160 సంవత్సరాలు. పిల్ల తాబేలు, తల్లి తాబేలు కన్నా ఎంత చిన్నది?



తల్లి తాబేలు వయస్సు : ________ సంవత్సరాలు

పిల్ల తాబేలు వయస్సు : ________ సంవత్సరాలు

| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| | 1 | 6 | 0 |
| – | | 4 | 7 |
| | | | |





పిల్ల తాబేలు, తల్లి తాబేలు కన్నా ________ సంవత్సరాలు చిన్నది.

3. గౌరి ఒక కథల పుస్తకంలో 194 పేజీలు చదివింది. శ్వేత అదే కథల పుస్తకంలో 128 పేజీలు చదివింది. ఎవరు ఎక్కువ పేజీలు చదివారు? ఎన్ని పేజీలు ఎక్కువ చదివారు?



| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| | 1 | 9 | 4 |
| – | 1 | 2 | 8 |
| | | | |




## ఇవి చేయండి

| | | 100 | 10 | 1 |
|---|---|---|---|---|
| (అ) | | 2 | 7 | 4 |
| | – | | 2 | 9 |
| | | | | |

| | | 100 | 10 | 1 |
|---|---|---|---|---|
| (ఆ) | | 3 | 4 | 5 |
| | – | 1 | 2 | 7 |
| | | | | |

| | | 100 | 10 | 1 |
|---|---|---|---|---|
| (ఇ) | | 2 | 4 | 3 |
| | – | 1 | 9 | 2 |
| | | | | |

| | | 100 | 10 | 1 |
|---|---|---|---|---|
| (ఈ) | | 4 | 1 | 9 |
| | – | | 2 | 8 |
| | | | | |

| | | 100 | 10 | 1 |
|---|---|---|---|---|
| (ఉ) | | 3 | 1 | 9 |
| | – | 1 | 7 | 9 |
| | | | | |

| | | 100 | 10 | 1 |
|---|---|---|---|---|
| (ఊ) | | 5 | 9 | 3 |
| | – | 2 | 6 | 9 |
| | | | | |

© SCERT not to be republished

### గెలిచింది ఎవరు?

ఒక రోజు క్రికెట్ ఆటలో భవానీ జట్టు 324 పరుగులు చేసింది. ఇక్రం జట్టు ఆడుతూ 198 పరుగులు చేసింది. ఇక్రంజట్టు గెలవడానికి ఇంకా ఎన్ని పరుగులు చేయాలి?

**ఎన్ని పరుగులు కావాలో కనుగొందాం:**





ఇక్రం జట్టు గెలవడానికి చేయాల్సిన పరుగులు 325

ఇంకా చేయాల్సిన పరుగులు 325−198=?

| | | 100 | 10 | 1 |
|---|---|---|---|---|
| గెలవడానికి చేయాల్సిన పరుగులు | | 2 ~~3~~ | 1 1 ~~2~~ | 1 5 |
| ఇక్రం జట్టు చేసిన పరుగులు | − | 1 | 9 | 8 |
| ఇంకా చేయాల్సిన పరుగులు | | 1 | 2 | 7 |

ఆలోచించండి!

5 ఒకట్లు 8 ఒకట్ల కన్నా తక్కువా?

1 పది 9 పదుల కన్నా తక్కువా?

కావున ఇక్రం జట్టు గెలవడానికి ఇంకను చేయవలసిన పరుగులు 127.

### ఎంత విద్యుత్ వాడారు?

షమీం మరియు శాలిని వారి పాఠశాలలో ప్రతి నెలలో వాడిన విద్యుత్తును మీటర్ రీడింగ్ నమోదుచేస్తారు. గత నెలలో వాడిన విద్యుత్ మీటరు రీడింగ్ 168 యూనిట్లుగా నమోదుచేసారు. ఈ నెలలో మీటరు రీడింగ్ 250 యూనిట్లుగా నమోదుచేసారు. ఈ నెలలో పాఠశాలలో వాడిన విద్యుత్ ఎన్ని యూనిట్లు?



శాలిని మరియు షమీం ప్రస్తుతనెలలో వాడిన విద్యుత్ యూనిట్లను లెక్కచేయాలనుకొన్నారు. ఇద్దరూ ఆ తీసివేతను ఇలా చేసారు.

| | శాలిని | షమీం |
|---|---|---|
| ప్రస్తుత నెలలో మీటరు రీడింగ్ | 2 5 0 | 2 5 0 |
| గత నెలలో మీటరు రీడింగ్ | − 1 6 8 | − 1 6 8 |
| | 1 1 8 | 8 2 |

ఎవరు తీసివేతను సరిగా చేశారు? ఎందుకు?

జవాబును ఎలా సరిచూడగలవు?

© SCERT not to be republished

## ప్రయత్నించండి


అనిల్ వద్ద ₹328 ఉన్నాయి. ఒక కథల పుస్తకం కొన్న తరువాత అతడి వద్ద ₹139 మిగిలాయి. అతడు కథల పుస్తకం కోసం ఎంత ఖర్చు చేసాడు?

| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| అనిల్‌వద్దనున్న డబ్బు ₹ | 3 | 2 | 8 |
| పుస్తకం కొన్న తర్వాత మిగిలినవి ₹ − | 1 | 3 | 9 |
| కథల పుస్తకం కోసం చేసిన ఖర్చు ₹ | | | |

ఆలోచించండి!
328−139 తేడా
200కు దగ్గరా?
లేక
100కు దగ్గరా?

**ఈ లెక్కలు సరిచేయగలరా?**

గౌరి తన తమ్ముడు మధుకు 4 లెక్కలు చేయమని ఇచ్చింది. ఆ లెక్కలను మధు తన కాపీలో ఇలా చేసాడు. గౌరి ఆ లెక్కలను చూసి 4 లెక్కలలో 2 మాత్రమే సరిగా చేసావు అంది. తప్పుగా చేసిన లెక్కలను గుర్తించి సరిచేయడానికి మధుకు సహాయం చేయండి.




© SCERT not to be republished

మధు చేసిన తప్పులను గౌరి ఇలా సరిచేసింది.

| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| | ~~3~~ 2 | ~~1~~ 10 | 17 |
| − | 2 | 9 | 8 |
| | | 1 | 9 |

| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| | ~~3~~ 2 | ~~0~~ 9 | 15 |
| − | 1 | 9 | 7 |
| | 1 | 0 | 8 |

గౌరి సరిచేసిందా? దీనితో మీరు ఏకీభవిస్తారా?

## ఇవి చేయండి

గౌరి వద్ద ఉన్న మరికొన్ని లెక్కలు కింద ఇవ్వబడినవి. వీటిని చేయండి.

(అ)

| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| | 4 | 8 | 2 |
| − | 1 | 2 | 9 |
| | | | |

(ఆ)

| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| | 6 | 0 | 4 |
| − | 2 | 8 | 9 |
| | | | |

(ఇ)

| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| | 5 | 1 | 7 |
| − | 2 | 8 | 9 |
| | | | |

(ఈ)

| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| | 3 | 0 | 0 |
| − | 1 | 2 | 9 |
| | | | |

(ఉ)

| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| | 1 | 6 | 1 |
| − | | 4 | 7 |
| | | | |

(ఊ)

| | 100 | 10 | 1 |
|---|---|---|---|
| | 3 | 0 | 0 |
| − | 1 | 2 | 5 |
| | | | |

© SCERT not to be republished